క్లుప్తంగా

బంగారుపాళెంలో గ్రూప్‌-2 పరీక్ష కేంద్రాలు

బంగారుపాళెం: మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించనున్న గ్రూప్‌–2 పరీక్షల కోసం నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్‌ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సెంయింట్‌ మేరీ ఉన్నత పాఠశాల, విజ్ఞాన్‌ డిగ్రీ కళాశాలలో పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షలు రాసేందుకు వచ్చే అభ్యర్థులకు కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్షలు జరగనున్నాయి. అభ్యర్థులు గంటకు ముందే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోని అనుమతించేదిల ఏదని తెలిపారు.

కర్తవ్య దీక్షలో సీత విజయం


ప్రవచనం చేస్తున్న చాగంటి

చిత్తూరు రూరల్‌: ఇల్లాలిగా తన బాధ్యతలు నిర్వర్తించడంలో కర్తవ్య దీక్ష పాటించడంలో సీతమ్మ విజయం సాధించిందని చాగంటి కోటేశ్వరరావు అన్నారు. చిత్తూరు నగరం గురు నగర్‌ కాలనీలో నిర్వహిస్తున్న సీతాయాశ్చరితమ్‌ మహత్‌(సీతమ్మ కథ ప్రవచనాలు శనివారంతో ముగిశాయి. ఆలోచనలో పరిపక్వ, వివేకం, ధైర్యం, ఆత్మాభిమానంలాంటి సుగుణాలన్నీ కలబోసి పోతపోసిన బంగారు బొమ్మ సీతమ్మ అన్నారు. అసలు సీతలేనిదే రామా యణం లేదన్నారు. సీతలోని సుగుణాలు నేటి తరానికి ఆదర్శమన్నారు. రామాయణంలోఏ ఘట్టం తీసుకున్నా సీతమ్మ ఘనత స్పష్టమవుతుందన్నారు. రాముడు తండ్రి మాటకు కట్టుబడి అరణ్యావాసానికి బయల్దేరితే కుమిలిపోలేదని, భర్త కర్తవ్యాన్ని గ్రహించి, ధైర్యంగా వెంట నడించిందని చెప్పారు. సీతను అశోకవనంలో ఉంచిన రావణుడు ఎన్నో ప్రలోభాలకు గురిచేసినా, స్థిర చిత్తంతో ఆ కష్టాలను గడ్డిపోచలా చూసిందే గానీ ఆత్మత్యాగం లాంటి పిరికి ఆలోచనలు చేయలేదన్నారు. అంతటి ధీరవనిత సీతమ్మ అని చెప్పారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

3న ప్రొఫెషనల్ అడ్వాన్స్‌మెంట్ పరీక్షలు

చిత్తూరు కలెక్టరేట్‌ : జిల్లాలో మార్చి 3వ తేదీన ప్రొఫెషనల్‌ అడ్వాన్స్‌మెంట్‌ పరీక్షలు నిర్వహించనున్నట్లు డీఈఓ దేవరాజు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పేపర్‌–1 పరీక్ష ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు, పేపర్‌–2 మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 వరకు ఉంటాయని వెల్లడించారు. వివరాలకు డీఈఓ కార్యాలయంలోని పరీక్షల విభాగంలో సంప్రదించాలని సూచించారు.

పరీక్షల నిర్వహణపై శిక్షణ

చిత్తూరు కలెక్టరేట్‌ : చిత్తూరులోని పీసీఆర్‌ ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలో ఇంటర్‌ పరీక్షల నిర్వహణపై చీఫ్‌, డిపార్ట్‌మెంట్‌, కస్టోడియన్లకు శిక్షణ ఇచ్చారు. డీవీఈఓ సయ్యద్‌ మౌలా మాట్లాడుతూ ఇంటర్‌ బోర్డు నిబంధనలను అనుసరించి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీగా మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ప్రశ్నపత్రాలను ఆయా ప్రాంతాల్లోని పోలీస్‌స్టేషన్లలో భద్రపరచాలని చెప్పారు. సమన్వయంతో పనిచేస్తూ ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వణకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్‌ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హేమలత పాల్గొన్నారు.

28న సైన్స్‌ దినోత్సవం

చిత్తూరు కలెక్టరేట్‌ : జిల్లావ్యాప్తంగా అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో ఈ నెల 28వ తేదీన జాతీయ సైన్స్‌ దినోత్సవ వేడుకలు నిర్వహించాలని డీఈఓ దేవరాజు ఆదేశించారు. శనివారం ఆయన మాట్లాడుతూ పాఠశాలల నుంచి సైన్స్‌ ప్రదర్శనలు పంపాలని కోరారు. ప్రపంచం ఎదుర్కొంటున్న గ్లోబల్‌ ఛాలెంజస్‌, వాటిని అధిగమించేందుకు పరిష్కారమార్గాల అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించాలని సూచించారు. ఇతర వివరాలకు జిల్లా సైన్స్‌ అధికారి వెంకటరమణ 9701871545 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో వ్రతం

బంగారుపాళెం: మండలంలోని మాధవనగర్‌ బ్రహ్మానందాశ్రమంలో శనివారం పౌర్ణమి పూజలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకుడు కేశవానంద స్వామి ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణస్వామి చిత్ర పటానికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం స్వామి వ్రత పూజా కార్యక్రమాలను చేపట్టారు. పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు సత్యనారాయణస్వామి వ్రత పూజల్లో పాల్గొని పూజలు చేశారు. సత్య నారాయణస్వామి పూజ విశిష్టత, పూజా ఫలాలను గురించి వివరించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. పౌర్ణమి పూజా కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వ్యక్తికి తీవ్రగాయాలు

గుడిపాల: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలైనట్లు ఎస్‌ఐ రామ్మోహన్‌ తెలిపారు. ఆయన కథనం మేరకు, మండలంలోని బసవాపల్లె దళితవాడకు చెందిన రమేష్‌(48) సైకిల్‌పై బయల్దేరారు. చెన్నై–బెంగళూరు జాతీయ రహదారిలోని చీలాపల్లె వద్ద వెళుతుండగా తమినాడు నుంచి తిరుపతికి బయల్దేరిన కారు ఢీకొంది. దీంతో తీవ్రగాయాల పాలైన రమేష్‌ను చీలాపల్లె సీఎంసీ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

తిమ్మసముద్రంలో ప్రచార సభకు హాజరైన ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న చిత్తూరు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి






నగరంలో వైఎస్సార్‌సీపీ కార్ల ర్యాలీ

జగనన్నతోనే పేదలకు ఉజ్వల భవిత

- సంక్షేమ ప్రభుత్వాన్నే మళ్లీ ఆశీర్వదించండి
- ఎన్నికల ప్రచార సభలో విజయానందరెడ్డి పిలుపు
- టీడీపీకి నాలుగు సంవత్సరాలు ప్రజలు గుర్తుకు రాలేదని ఎద్దేవా
- నగరంలో పెద్ద ఎత్తున కార్ల ర్యాలీ


బంగారుపాళెం: సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సునీల్‌కుమార్

చిత్తూరు కార్పొరేషన్‌: ''పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు జగనన్నను మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి పేర్కొన్నారు. స్థానిక తిమ్మసముద్రంలో శనివారం ఎన్నికల ప్రచార బహిరంగసభ నిర్వహించారు. తిమ్మసముద్రం రవిరెడ్డి, రెడ్డిసాయిల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్ల ర్యాలీతో ఆయన కొంగారెడ్డిపల్లె నుంచి ఈ సభా ప్రాంగణానికి వచ్చారు. ఆయనకు గజమాలతో నాయకులు స్వాగతం పలికారు. విజయానందరెడ్డి మాట్లాడుతూ, ప్రతిసారీ ఎన్నికల ముందు టీడీపీ నాయకులు ఇలా హంగామా చేసి వెళ్లిపోవడం మామూలేనన్నారు. 2019 ఎన్నికల తర్వాత పత్తా లేకుండా పోయిన టీడీపీ నేతలకు ఇప్పుడు హఠాత్తుగా ప్రజలు గుర్తొచ్చేశారని ఎద్దేవా చేశారు. ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసేందుకు సైకిల్‌ యాత్ర చేస్తున్నారని విమర్శించారు. కరోనా సమయంలో ఈ సీజనల్‌ పార్టీ నాయకులు ఏమైపోయారని ప్రశ్నించారు.

నగరాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

కట్టమంచిలో సాయంత్రం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో విజయానందరెడ్డి మాట్లాడుతూ, 2019లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నగరాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే ఫ్యాన్‌ గుర్తుకే ఓటేయాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మళ్లీ గెలిపించుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రజల గోడు పట్టని తెలుగుదేశం నేతలు ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడడంతో రోడ్లమీద కనిపిస్తున్నారని దుయ్యబట్టారు. వారికి ఓటుతో మరోసారి బుద్ధి చెప్పాలని కోరారు. ఇంటింటికీ సంక్షేమం అందించిన జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మేయర్‌ అముద, నగర పార్టీ అధ్యక్షులు జ్ఞానజగదీష్‌, టిమ్ము, మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ రాహుల్‌రెడ్డి, టౌన్‌బ్యాంకు చైర్మన్‌ రాంగణేష్‌, రూరల్‌ పార్టీ అధ్యక్షులు త్యాగ, మాజీ మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ కృష్ణారెడ్డి, కార్పొరేటర్‌ స్వరూపరాణి నాయకులు బాలాజీ, నారాయణ, మనోజ్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, కట్టమంచి బాబ్జీ, ద్వారక, సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రెడ్డెప్ప, శివారెడ్డి, రోహిత్‌రెడ్డి, జ్యోతి, ప్రవీణ్‌, చక్రి, జానా, సోము, గౌతం, శిరీష్‌రెడ్డి, చిట్టి, హరి, వినోద్‌, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

బూత్‌ కమిటీ సభ్యులే సైనికులు

బంగారుపాళెం: వైఎస్సార్‌సీపీ గెలుపునకు బూత్‌కమిటీ సభ్యులు సైనికులుగా పనిచేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పూతలపట్టు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్‌ సునీల్‌కుమార్‌ అన్నారు. అరగొండ రోడ్డులోని కామరాజు గార్డెన్స్‌ ఆవరణలో శనివారం పార్టీ మండల కన్వీనర్‌ రామచంద్రారెడ్డి అధ్యక్షతన మండలంలోని బూత్‌ కమిటీ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో డాక్టర్‌ సునీల్‌ కుమార్‌ మాట్లాడుతూ, గ్రామాల్లో ఓట్లు వేయించడంలో బూత్‌కమిటీ సభ్యులదే కీలక పాత్ర అని గుర్తుచేశారు. పోలింగ్‌ కేంద్రాల్లో ఓటింగ్‌ ప్రక్రియలో సభ్యులు పాటించాల్సిన అంశాలపై దిశానిర్దేశం చేశారు. స్థానిక నాయకులు, బూత్‌ కమిటీలు సమన్వయంతో పనిచేసి ఓటింగ్‌ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించాలన్నారు. 2019లో ఎన్నికల్లో నాయకులు, బూత్‌ కమిటీలు, కార్యకర్తలు కష్టపడి పనిచేయడం పనిచేయడంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి జగనన్న సీఎం అయ్యారన్నారు. అదే తరహాలో పనిచేసి వైఎస్సార్‌సీపీని గెలిపించుకుని జగనన్నను మళ్లీ సీఎంను చేసుకోవాలన్నారు. రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్‌ చైర్మన్‌ కుమార్‌రాజా, వైస్‌ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్‌, వడ్డెర కార్పొరేషన్‌ రాష్ట్ర డైరెక్టర్‌ మొగిలీశ్వర్‌, సింగిల్‌ విండో, మార్కెట్‌ కమిటీ చైర్మన్లు దత్తాత్రేయరెడ్డి, నారే సోమశేఖర్‌, జిల్లా పార్టీ కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, జిల్లా సేవాదళ్‌ అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌రెడ్డి, సీనియర్‌ నాయకులు పాల్గొన్నారు.

అర్ధగిరి క్షేత్రంలో ఘనంగా పౌర్ణమి వేడుకలు


అర్ధగిరి క్షేత్రంలో భక్తిశ్రద్ధలతో అర్చకులు నిర్వహించిన సుదర్శన హోమం

తవణంపల్లె: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అర్ధగిరి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అర్చకులు స్వామికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేయించారు. తర్వాత స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించి ధూపదీప నైవేద్యం సమర్పించారు. సహజసిద్ధమైన సజీవ రాయుని తీర్థం కోసం భక్తులు బారులు తీరారు. పలు రాష్ట్రాల నుంచి పౌర్ణమి వేడుకలు తిలకించడానికి విచ్చేసిన భక్తులు స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

భక్తి శ్రద్ధలతో సుదర్శన హోమం

పౌర్ణమి సందర్భంగా ఆలయంలో స్వామికి అర్చకులు భక్తిప్రపత్తులతో సుదర్శన హోమం నిర్వహించారు. ముందుగా కలశ పూజ చేసి స్థాపించారు. తర్వాత వేదమంత్రోచ్ఛరణ పఠనం చేస్తూ హోమం నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. హోమంలో ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్‌ సురేంద్రరెడ్డి, ఆలయ ఈఓ హనుమంతురావు, ఉభయదారులు పాల్గొన్నారు. రాత్రి 8 గంటలకు అర్చకులు ఉత్సవ మూర్తికి అభిషేకం, పూజలు నిర్వహించారు. అనంతరం సుగంధ పుష్పాలతో అలంకరించిన పల్లకిలో స్వామి కొలువుదీరి భక్తుల నడుమ ప్రాకారోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. క్షేత్రంలో భక్తుల కాలక్షేపం కోసం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఇష్టపడి చదివితే విజయం తథ్యం


వార్షికోత్సవంలో ప్రసంగిస్తున్న మునస్వామి

గుడిపాల: విద్యార్థులు ఇష్టపడి చదివితే విజయం తథ్యమవుతుందని విశ్రాంత తెలుగు అధ్యాపకులు, చంద్ర చక్రవర్తి మునస్వామి అన్నారు. మండలంలోని సీఎస్‌ఆర్‌ కళాశాలలో వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మునస్వామి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇష్టపడి చదివితే విజయం వరిస్తుందన్నారు. విద్యతోపాటు క్రమశిక్షణ, మానవీయ విలువలు కలిగి ఉండాలన్నారు. వార్తా పత్రికలను చదవడం వలన జ్ఞానాన్ని పొందవచ్చన్నారు. కళాశాల అధినేత లోకేష్‌ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతోపాటు లోకజ్ఞానాన్ని అలవరచుకోవాలన్నారు. అనంతరం కళాశాలలో సాంస్కృతిక, కల్చరల్‌ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్‌ రామచంద్ర, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు మాసయ్య, అధ్యాపకులు అర్జున్‌, హేమంత్‌కుమార్‌, సుజాత, రంజిత్‌, రాధిక, కస్తూరి, జోయల్‌, రీనాతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్‌తో ఇంటివద్దకే వైద్యం


వైద్య సేవలందిస్తున్న డాక్టర్ రక్షిత


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ ప్రియాంక

గుడిపాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్‌ విధానంతో ప్రజల ఇంటి వద్దకే వైద్యం వస్తోందని బొమ్మసముద్రం వైద్యాధికారి రక్షిత అన్నారు. మండలంలోని చామంతిపురం గ్రామంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్‌ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు హిమోగ్లోబిన్‌ పరీక్షలు నిర్వహించారు. బీపీ, చక్కెర వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఇందులో 59 మందికి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి ఇంటి వద్దనే ఆరోగ్య సేవలను అందించారు. వైద్య సిబ్బంది శ్రీలక్ష్మి, యమున, దేవప్రీత, రాధ పాల్గొన్నారు.

ద్వారకాపురంలో ఫ్యామిలీ డాక్టర్‌ సేవలు

తవణంపల్లె: మండలంలోని ద్వారకాపురంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్‌ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్‌ ప్రియాంక 87 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలిచ్చారు. గ్రామీణ ప్రజల కోసం గ్రామానికి వచ్చి వైద్య పరీక్షలు చేసి వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భవతులు, బాలింతలకు, బీపీ, సుగర్‌ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేయించి ఉచితంగా మందులు అందజేశారు. ఏఎన్‌ఎం సుజాత, ఎంఎల్‌హెచ్‌పీ నిహారిక, హెల్త్‌ అసిస్టెంట్‌ శ్రీనివాసులు, ఆశా కార్యకర్తలు విజయ, సర్గుణమ్మ, స్వప్న పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిషేధానికి కృషి

చిత్తూరు రూరల్‌: మాదకద్రవ్యాల నిషేధానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నేషనల్‌ యాంటీ క్రైమ్‌ అండ్‌ హ్యూమన్‌ రైట్స్‌ ఆఫ్‌ ఇండియా జాతీయ అధ్యక్షులు జాన్‌ శామ్యూల్‌ కిమ్‌ తెలిపారు. ×స్టూడెంట్స్‌ ఎన్‌ టైటిల్మెంట్‌ ర్యాలీ ఫర్‌ యాంటీ డ్రగ్స్‌₹ చైతన్య కార్యక్రమాన్ని శనివారం చిత్తూరు నగరంలో నిర్వహించారు. డీఈవో దేవానంద్‌ ర్యాలీని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో మాదక ద్రవ్యాల వినియోగం విచ్చలవిడిగా పెరిగిపోతోందదన్నారు. మాదక ద్రవ్యాలపై విద్యార్థుల్లో అవగాహన కలిగించే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. సంఘం కోశాధికారి అనూష ఏంజెల్‌, జాతీయ ఉపాధ్యక్షుడు ప్రసాద్‌ రాజు, జాతీయ కార్యదర్శి గంధం శ్రీనివాస్‌, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుజాత, రాష్ట్ర మహిళా కార్యదర్శి శ్రీ శివాని, ఆంధ్రప్రదేశ్‌ పాస్టర్స్‌ ఫెడరేషన్‌ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ఆర్‌ జోబు తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

బహుముఖ ప్రజ్ఞాశాలి రామలింగారెడ్డి


బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

చిత్తూరు రూరల్‌: బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన కట్టమంచి రామలింగారెడ్డి జిల్లా వాసి కావడం ఎంతో గర్వకారణమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కరుణకుమార్‌ అన్నారు. చిత్తూరు నగరంలోని మ్యాంగో భవన్‌లో శనివారం సీఆర్‌ రెడ్డి మెమోరియల్‌ ట్రస్ట్‌ ఆధ్వర్యంలో సీఆర్‌ రెడ్డి వర్ధంతి సభను నిర్వహించారు. కరుణ కుమార్‌ మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ మొదటి ఉపకులపతి కట్టమంచి రామలింగారెడ్డి అని, ఆయన సీఆర్‌ రెడ్డిగా పేరొందారని చెప్పారు. విద్య, సాహిత్య, సేవ, రాజకీయ రంగాల్లో సీఆర్‌ రెడ్డి తనదైన ముద్ర వేశారని కొనియాడారు. సామాజిక, సాహిత్య రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న ప్రముఖుల్ని సత్కరించారు. అంతకు ముందు బీవీ రెడ్డి కాలనీలోని సీఆర్‌ రెడ్డి సమాధి వద్ద నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్‌ బంగళా వద్దనున్న సీఆర్‌ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఆర్‌ రెడ్డి ట్రస్టు కృషి మేరకు చిత్తూరులోని కట్టమంచి, సాంబయ్య కండ్రిగ రోడ్డుకు సీఆర్‌ రెడ్డి మార్గంగా పేరు పెట్టడం అభినందనీయం అన్నారు. అనంతరం వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌ రెడ్డి ట్రస్టు అధ్యక్షులు ప్రభాస్‌ కుమార్‌ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎంవి నిరంజన్‌ రెడ్డి, సమన్వయకర్త ఎంవి శ్రీధర్‌ రెడ్డి, గౌరవ అతిథి కట్టమంచి బాలకష్టారెడ్డి, కార్పొరేటర్‌ హరిణి రెడ్డి, డాక్టర్‌ సుదర్శన్‌, డాక్టర్‌ నిరంజన్‌ రెడ్డి, బీవీ రెడ్డి, కట్టమంచి బాబీ, మునస్వామి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాల వారీగా ఈవీఎంల కేటాయింపు


మాట్లాడుతున్న కలెక్టర్ షణ్మోహన్

చిత్తూరు కలెక్టరేట్‌ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అసెంబ్లీ, పార్లమెంట్‌ నియోజకవర్గాల వారీగా ఈవీఎంల కేటాయింపు ర్యాండమైజేషన్‌ ట్రయల్‌ ప్రక్రియ రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించనున్నట్లు కలెక్టర్‌ షణ్మోహన్‌ తెలిపారు. ఈ మేరకు శనివారం గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్‌ మాట్లాడుతూ మొదటి ర్యాండమైజేషన్‌ ట్రయల్‌ ప్రక్రియ రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు అంగీకరించిన తర్వాత ర్యాండమైజేషన్‌ పూర్తి చేసిన కాపీని గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులకు ఇవ్వనున్నట్లు చెప్పారు. జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు, చిత్తూరు పార్లమెంట్‌ స్థానానికి 4708 బ్యాలెట్‌ యూనిట్లు, కంట్రోల్‌ యూనిట్లు 4226, వీవీప్యాట్లు 5082 వచ్చాయని తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లో ర్యాండమైజేషన్‌ ట్రయల్‌ ప్రక్రియపై డిప్యూటీ తహసీల్దార్‌, ఈడీఎం, ఎన్నికల డీటీ, కంప్యూటర్‌ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో డీఆర్‌ఓ పుల్లయ, డ్వామా పీడీ రాజశేఖర్‌, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు ఉదయ్‌కుమార్‌, అట్లూరి శ్రీనివాసులు, భాస్కర్‌, గంగరాజు, ప్రభుతేజ్‌, ఎన్నికల విభాగం సిబ్బంది ఉమాపతి, మనోజ్‌కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి ముఠా అరెస్ట్‌


గంజాయి ముఠాను అరెస్ట్ చూపిస్తున్న పోలీసులు

చిత్తూరు అర్బన్‌: గుట్టు చప్పుడు కాకుండా నడుస్తున్న అక్రమ గంజాయి వ్యాపారాన్ని చిత్తూరు పోలీసులు శనివారం రట్టు చేశారు. రూ.4.5 లక్షలు విలువ చేసే 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని, నలుగురు విక్రేతలను అరెస్ట్‌ చేశారు. ఈ మేరకు డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, టూటౌన్‌ సీఐ ఉలసయ్య వివరాలు వెల్లడించారు. టూటౌన్‌ పోలీసులు నగరంలో విస్తృత దాడులు నిర్వహించి, బ్యాన్స్‌ హోటల్‌ సమీపంలో తులసీ రామన్‌, చరణ్‌కుమార్‌, మాధవ, కన్న అనే వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద రూ.4.50 లక్షలు విలువ చేసే గంజాయి, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు విచారించగా పాండ్యా అనే వ్యక్తి విశాఖపట్నం నుంచి గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. పట్టుబడిన నలుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం సిబ్బందిని అభినందిస్తూ నగదు రివార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్‌ సీఐ విశ్వనాథరెడ్డి తదితరులున్నారు.

శాస్త్రోక్తంగా పున్నమి గరుడ సేవ


కాణిపాకం నుంచి తాడేపల్లె గూడెంకు బయలుదేరుతున్న స్వామివారి ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు

కాణిపాకం(యాదమరి): కాణిపాకంలోని శ్రీ వరదరాజుల స్వామి ఆలయంలో ఆలయ అర్చక వేదపండితులు శాస్త్రోక్తంగా పౌర్ణమి గరుడసేవను నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం రాత్రి స్వామివారు గరుడవాహనంపై పుర వీధుల్లో విహరించారు. భక్తులు స్వామివారికి మంగళ హారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శాస్త్రోక్తంగా సత్యనారాయణ వ్రతాన్ని ఆలయ అర్చక వేదపండితులు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత వరదరాజుల స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని సత్యనారాయణ స్వామి అలంకరణలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి సత్యనారాయణ వ్రతంను నిర్వహించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో వ్రతంను ఆచరించారు.

గో సంరక్షణ ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళం

వినాయక స్వామి గో సంరక్షణ ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళంను హైదరాబాద్‌కు చెందిన మణికంఠ ఆలయ అధికారులకు అందించారు. దాత శనివారం రాత్రి కుటుంబ సమేతంగా స్వామివారి దర్శనార్థం విచ్చేసి ఆలయ అధికారులకు విరాళం అందించారు. వారికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్‌ వాసు, ఇన్‌స్పెక్టర్‌ రమేష్‌ పాల్గొన్నారు.

మార్చిలో ప్రారంభోత్సవాలు

వరసిద్ధి వినాయక స్వామి ఆలయం తరపున చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను మార్చి మొదటి వారంలో ప్రారంభించనున్నట్లు ఆలయ చైర్మన్‌ మోహన్‌ రెడ్డి, ఈఓ వెంకటేశు తెలిపారు. శనివారం ఉదయం ఆలయ సమావేశపు మందిరంలో ఆలయ చైర్మన్‌, ఈఓ అధ్యక్షతన ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఆలయ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. వేసవి దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చలువ పందిళ్లు, కూల్‌పెయింట్‌లు వేసి తగు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. త్వరలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్‌ బోర్డు సభ్యులు గోపి, కాంతమ్మ, సుబ్బలక్ష్మమ్మ, జయశ్రీ, వెంకటరమణ, సునీల, రామసుబ్బమ్మ, ప్రతిమ, ఎక్స్‌ అఫిషియో సభ్యులు సోమశేఖర్‌ గురుకుల్‌ ఆలయ ఈఈ వెంకటనారాయణ, ఏఈఓలు ఎస్వీ కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్‌ రెడ్డి, హరిమాధవ రెడ్డి, సూపరింటెండెంట్లు కోదండపాణి, వాసు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లె గూడేనికి వరసిద్ధుని ప్రచారరథం

వరసిద్ధి వినాయక స్వామి ప్రచార రథం శనివారం ఉదయం కాణిపాక ఆలయం నుంచి తాడేపల్లె గూడేనికి బయలుదేరి వెళ్లింది. ఆలయం నుంచి సిద్ధి, బుద్ధి, సమేత వినాయక స్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి రథంలో కొలువు తీర్చారు. అనంతరం ప్రచార రథానికి ప్రత్యేక పూజలు చేసి సాగనంపారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు ప్రతిమ, వెంకటరమణమ్మ, రామసుబ్బమ్మ, సుశీల, ఆలయ సూపరింటెండెంట్‌ కోదండపాణి, ప్రచార రథం ఇన్‌చార్జ్‌ విఘ్నేష్‌, కాణిపాకం ఎస్‌ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.